సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 15 ఫిబ్రవరి 2024 : పేజీలు 8

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



కాప్రా, మేజర్ న్యూస్ : ఉప్పల్ నియెజక వర్గంలోని కాప్రా డివిజన్ లో బిఅర్ఎస్ నాయకులు కాంగ్రేస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. బుధవారం కాంగ్రేస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు,ఉప్పల్ నాయకులు మందముల్ల పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి అధ్వర్య ంలో మాజీ వార్డు మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్ ,మై నార్టీ నాయకులు ఎండీ అలీ లు కాంగ్రేస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిసి సెల్ నాయకులు ప్రదీప్, ఎస్సీ సెల్ నాయకులు సోమ నాద్,మధు కుమార్, బిఅర్ఎస్ నాయకులు గజేం దర్ రావు, నరేందర్, నర్సింహ, శ్రీకాంత్ చారి, మహేష్, అనిత, శీరిషా,సౌజన్య ,రుపా, మూర్తి, యాసిన్, రసీద్,కిరణ్, శంకర్, సుగుణ, శభీర్, మూర్తి, రాజు,భగత్,పద్మ, బిక్షపతి, హరీష్, చంద్ర య్యా, రెహమాన్,ముర్తుజా, లతో పాటు దాదావు 150మంది కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీలో చేరారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో
# ప్రవేశ దరఖాస్తు ఆహ్వానం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బెస్ట్ అవైలబుల్ స్కూల్ కోసం 2024-25 సంవత్సరానికిగాను దరఖాస్తు చేసుకునేందుకు ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పెరిక యాదయ్య కార్యాలయంద్వారా జారీ చేసిన ప్రకటనను అనుసరించి,అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సౌజన్యంతో హైదరాబాద్ జిల్లాలో నిర్వహించబడుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ద్వారా 2024-25విద్యా సంవత్సరంలో 1వ తరగతి డే స్కాలర్ షెడ్యూల్డ్ కులానికి సంబంధించిన విద్యార్థులు తగిన అర్హులన్నారు. విద్యార్థులను చేర్చుకోనుటకు ఆసక్తిగల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలనుంచి నూతనంగా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖనందు సమర్పించుటకు,చివరి తేది ఈనెల25వ తేదిఅని, ఇతర వివరములకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి సూచించారు.

## విద్యాశాఖ మంత్రిని
# నియమించండి

### టిఆర్ఎస్‌వి ఆందోళన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలంటూ బషీర్ బాగ్ లోని నిజాం కాలేజీ గేటు ఎదుట బుధవారం బిఆర్ఎస్ పార్టీ అనుబంధ విభాగం బిఆర్ఎస్వి ఆందోళన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నాయకులు నాగేందర్ , అవినాష్ మాట్లాడుతూ... విద్యార్థుల సమస్యలను చెప్పుకునేందుకు సంబంధిత శాఖ మంత్రి లేకపోవడం దారుణమన్నారు. త్వరలో ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ జరగనున్న నేపథ్యంలో వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ను నియమించాలనీ డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో పాల్గొన్న విద్యార్థి సంఘ నాయకులను అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల విద్యార్థులు ఉమేష్ ,జాన్, తరుణ్ ,క్రాంతి ,సుశాంత్ ,సత్యం తదితరులు పాల్గొన్నారు




## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృాఎష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో వసంత పంచమి పండుగ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా, శాస్త్ర యుక్తంగా అక్ష రాభ్యాసం నిర్వ హించారు. అక్షరాభ్యాస మహోత్సవంలో పాల్గొని చిన్నారుల అక్షరాభ్యాసం అనే మొదటి అడుగు మహా సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రారంభించారు. విశేషంగా బాసరలో అమ్మవారి పాదాల దగ్గర పూజించినటువంటి కుంకుమ, మహా సరస్వతి అమ్మవారి యంత్రము బాసర నుంచి తెప్పించి చిన్నారులకు ఇవ్వడం జరిగింది. ఈ మహోత్సవంలో పాఠశాల చైర్మన్ శిరీష శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## 'విజయ'మాధవి సాంస్కృతిక శోభ




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : నృత్యగురువు విజయమాధవి, విధిసాయిజా ఆధ్వర్యంలో పలువురు నృత్యగురువులను, శిష్యులను సత్కరించి మెమెంటోలను,సర్టిపికేట్లను ప్రదానం చేసారు. విజయమాధవి సాంస్కృతిక సేవా సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా జాతీయస్థాయిలో నగరంలో నృత్య, సంగీతపోటీలను నిర్వహిస్తూ సాంస్కృతిక శోభను నగరానికి తీసుకువస్తున్నారు.అస్మిత,ఆశ,నాగేశ్,మహిత ,సింధూరి దేవి, నవ్య, అక్ష్మిత ,వినూత్న,వైష్ణవి,అను,మౌనిక.ప్రవల్లిక,అంజలి,డా.నవ్య,శివజ్యోతి,చంద్రస్వాతి, జ్యోతిరెడ్డి–నృత్యగురువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలుగు యూనివర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొ.శశికళారెడ్డి, ఝాన్సీ, అనుప్రసాద్– అతిథులుగా హాజరయ్యారు. విజయమాధవి,విధిసాయిజా చేస్తున్న కళాసేవను ప్రశంసించారు.



శ్రీకృాఎష్ణ నగర్ బి బ్లాక్ లో నెలకొని ఉన్న శ్రీ.కనకదుర.సహిత, శ్రీ.సాయిబాబా దేవాలయం లో వసంతపంచమి పురస్కరించుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు సోమ శర్మ ఆద్వర్యం లో పూజలు చేసారు. కార్యక్రమం లో ఆలయ అధ్యక్షుడు మల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ మురళీధర్, కోశాధికారి మురళి రెడ్డి, ఉపాధ్యక్షులు కనక గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
**మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

## అనంత పద్మనాభ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జస్మత్ పటేల్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నవాబ్పేట్ మండలంలోని పోమాల్ గ్రామంలోగల నూతనంగా ప్రతిష్టించిన శ్రీఅనంత పద్మనాభస్వామి దేవాలయంలోను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ సందర్శించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రిథేష్ జాగిర్దార్,దేవాలయ సంస్థాపకులు సుధీర్ పాండ్య,సుచిత్ర పాండ్యా,మోహన్ పాండ్యా,వైశాలీ,వనితా జోషి, జిగర్ జోషి తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వాలంటైన్ డే సందర్భంగా అమెజాన్ పూల బొకే ఆప్షన్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : వాలంటైన్ డే సందర్భంగా, హైదరాబాద్ తో పాటు 46 పట్టణాల్లో 3000కి పైగా అమేజాన్ వారి కొత్త మరియు నమ్మకమైన సేవతో తాజా ప్రీమియం నాణ్యతా పూల బొకేలతో ప్రేమికులకు ఆప్షన్స్ అందించింది. 30 రకాల పూలతో 1200 బొకేల విస్తృాఎత శ్రేణి నుండి ఎంచుకోవడానికి కస్టమర్స్ కు ఆప్షన్స్ ఇస్తోంది . ప్రతి సందర్భానికి తగిన పరిపూర్ణమైన ఏర్పాటును ప్రతి కస్టమర్ కు ఇది అందిస్తుంది. ఈ ప్రేమ సీజన్ లో కస్టమర్స్ అత్యంత ఎక్కువ ప్రయోజనం పొందడానికి అమేజాన్. అదే రోజు డెలివరీ ఆప్షన్ ను 60% తగ్గింపుతో అందిస్తోంది, రూ. 3000కి పైగా ఆర్డర్స్ కోసం ఎంపిక చేసిన కార్డ్స్ పై నో కాస్ట్ ఈఎంఐ మరియు ఎంపిక చేసిన డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్స్ పై 10% వరకు తక్షణ డిస్కౌంట్ అందచేస్తోంది.కేవలం రూ.379తో ఆరంభమైన, ప్రతి బొకేని నిపుణులైన ఫ్లోరిస్ట్స్ ఎంతో నైపుణ్యంగా రూపొందిస్తారు, ఆధునికతను చేర్చే సొగసైన డిజైన్స్ లతో . బొకేలకు అదనంగా, కస్టమర్స్ ఉత్తమమైన, ఎంపిక చేయబడిన పొడవైన–కాడలు కలిగన వివిధ రంగుల గులాబీలతో తమ అభిమానాన్ని వ్యక్తం చేసే ఉత్తమమైన పూలతో అందిస్తోంది .ఈ సందర్భంగా డైరెక్టర్, కే.ఎన్ శ్రీకాంత్,హోమ్, కిచెన్ మరియు అవుట్ డోర్స్, అమేజాన్ ఇండియా కంపెనీ నిబద్ధత గూర్చి పునరుద్ఘాటిస్తూ ఇలా అన్నారు, సాటిలేని కస్టమర్ అనుభవాలు అందచేయడానికి అమేజాన్.ఇన్ ద్వారా తాజా పూల బొకేలు పరిచయం చేయడానికి మేము ఉల్లాసోత్సాహాలు కలిగి ఉన్నాము, కస్టమర్స్ ఎంపిక చేయడానికి మరిన్ని బహుమతుల ఆప్షన్స్ తో సౌకర్యవంతమైన మరియు నమ్మకమైన గమ్యస్థానాన్ని అందిస్తున్నాము. ఈ సేవలు 3000 లభిస్తోంది మరియు ఈ ప్రాంతాల్లో కస్టమర్స్ యొక్క విభిన్నమైన అవసరాలు మరియు ప్రాధాన్యతలను ఇది తీరుస్తుంది. విలక్షణమైన డిజైన్స్ సమూహాన్ని కేటాయించే విస్తృాఎత శ్రేణిలో నిపుణులైన ఫ్లోరిస్ట్స్ మా వద్ద ఉన్నారుఅని అన్నారు.

## విభిన్న విభాగాలలో భారతీయ విద్యార్థుల కోసం బ్రిటిష్ కౌన్సిల్ గొప్ప స్కాలర్షిప్‌లను 2024 ఆవిష్కరణ



హైదరాబాద్: మేజర్ న్యూస్: బ్రిటీష్ కౌన్సిల్, యుకే యొక్క విద్యా అవకాశాలు, సాంస్కృాఎతిక సంబంధాల కోసం అంతర్జాతీయ సంస్థ, యుకే ప్రభుత్వం యొక్క గ్రేట్ బ్రిటన్ ప్రచార భాగస్వామ్యంతో గ్రేట్ స్కాలర్షిప్స్2024ను ప్రకటించింది. గ్రేట్ స్కాలర్షిప్స్ భారతదేశంలోని విద్యార్థులకు 2024 శరదృాఎతువు నుండి యుకే లో వివిధ అధ్యయన రంగాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ బోధనా అధ్యయనాలను చేపట్టే అవకాశాన్ని అందిస్తాయి.ఈ సంవత్సరం 25 యుకే విశ్వవిద్యాలయాలు కార్యక్రమంలో భాగంగా భారతీయ విద్యార్థులకు 26 పోస్ట్ గ్రాడ్యుయేట్ గ్రేట్ స్కాలర్షిప్లను అందిస్తున్నాయి, ఫైనాన్స్, మార్కెటింగ్, బిజినెస్, సైకాలజీ డిజైన్, హ్యూమానిటీస్, డ్యాన్స్ మరియు మరిన్ని. ప్రతి గ్రేట్ స్కాలర్షిప్ కనీసం ః10,000 విలువైనది, ఇది 2024–25 విద్యా సంవత్సరానికి యుకే లో ఒక సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు కోసం ట్యూషన్ ఫీజు కోసం చెల్లించబడుతుంది.గ్రేట్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్ 2024 న్యాయ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో భారతీయ విద్యార్థులకు న్యాయం మరియు న్యాయ అధ్యయనాల కోసం రెండు స్కాలర్షిప్లను కూడా అందిస్తుంది. ఈ స్కాలర్షిప్స్ చట్టపరమైన రంగంలో అత్యుత్తమ కార్యక్రమాలను అందించే రెండు ఉన్నత విద్యా సంస్థలలో అందించబడతాయి. మానవ హక్కులు, ఆస్తి చట్టం, నేర న్యాయం, వాణిజ్య చట్టం, మరిన్ని వంటి వివిధ కోర్సులను అభ్యసించడానికి ఆసక్తి ఉన్న భారతీయ విద్యార్థులు ఈ స్కాలర్షిప్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.అదనంగా, 2024–25 విద్యా సంవత్సరానికి, నాలుగు యుకే విశ్వవిద్యాలయాలలో నాలుగు సైన్స్, టెక్నాలజీ స్కాలర్షిప్స్ అందుబాటులో ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ ఇంజినీరింగ్, సైకాలజీ వంటి వివిధ రకాల సైన్స్, టెక్నాలజీ సంబంధిత సబ్జెక్టులను కవర్ చేసే కోర్సుల కోసం భారతీయ విద్యార్థులు పాల్గొనే ఏదైనా ఉన్నత విద్యా సంస్థలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

# ది చెన్నై సిల్క్స్‌లో వివాహ సిల్క్ సంబరాలు ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ది చెన్నై సిల్క్స్ లో వివాహ సిల్క్ సంబరాలు జరిగాయి . పండగలు వివాహాలను పురస్కరించుకొని నేడు ది చెన్నై సిల్క్స్ లో వివాహ సిల్క్ సంబరాలు సినీ నటి వైష్ణవి కృాఎష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివాహ కార్యక్రమాలకు షాపింగ్ పై పది శాతం రాయితీ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సరికొత్త డిజైన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏజీఎం ఆర్ మహేష్, మేనేజర్స్ , , త్యాగరాజన్, శర్వానన్, వినయ్ కుమార్ , సామ్రాట్ విక్రమ్ , నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్లోని జిహెచ్ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో అఫీషియల్స్ మరియు కార్పొరేటర్ల సమావేశం జరిగింది. మెట్టుగూడ డివిజన్ కి సంబంధించిన వివిధ అంశాల మీద మీద డివిజన్ కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్ మాట్లాడం జరిగింది.

### బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లో 'కాటన్ హౌస్' తొలి బ్రాంచ్ ను ప్రారంభించిన హెచ్ హెచ్ శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీ!!



సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశంలోనే నాణ్యమైన వస్త్రాలను పంపిణీ చేయాలనే లక్ష్యంతో వినియోగదారుల ప్రశంశలు అందుకోవాలన్న ధృాఎడ సంకల్పంతో 'కాటన్ హౌస్' మొదలైంది. భారతదేశం యొక్క సుసంపన్నమైన వస్త్ర వారసత్వాన్ని కాపాడాలనే అభిరుచితో స్థాపించబడిన కాటన్ హౌస్ సంస్థ తొలిసారిగా హైదరాబాద్ లో వస్త్రాలను పంపిణీ చేయడానికి సిద్ధమైంది. బెనారసి, కంజీవరం, కోట మరియు చందేరి చీరల యొక్క ఎంపికలను ఈ బ్రాంచ్ ద్వారా వినియోగించనున్నారు.హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14 లో ఉన్న ఈ తొలి బ్రాంచ్ ను హెచ్ హెచ్ శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీ స్వయంగా ఆవిష్కరించారు. కాగా ఈ కార్యక్రమానికి నిజాం రాజవంశీయుడైన నవాబ్ రౌనాక్ యార్ ఖాన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 'కాటన్ హౌస్' ఫౌండర్ అరుణ గౌడ్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక ఈ ప్రారంభోత్సవ వేడుకలో హెచ్ హెచ్ శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక కాటన్ హౌస్ తొలి బ్రాంచ్ ను నా చేతుల మీదుగా ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజలకు శ్రేష్టమైన, నాణ్యమైన వస్త్రాలు కాటన్ హౌస్ ద్వారా అందుతాయని విశ్వసిస్తున్నాను. ఈ కార్యక్రమానికి నన్ను అతిథిగా పిలిచినందుకు కాటన్ హౌస్ ఫౌండర్ అరుణ గౌడ్ గారికి ధన్యవాదాలు అన్నారు. కాటన్ హౌస్ ఫౌండర్ అరుణ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరికి తక్కువధరలో నాణ్యమైన వస్త్రాలు అందించాలనే లక్ష్యంతో 'కాటన్ హౌస్' మొదలైంది. ఆ లక్ష్యంతో ముందుకు సాగుతూ అందరి ప్రసంశలు అందుకోవాలనేదే మా కోరిక. హైదరాబాద్ లో తొలి బ్రాంచ్ ప్రారంభోత్సవం కోసం విచ్చేసిన హెచ్ హెచ్ శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి జీ గారికి ధన్యవాదాలు. ఈ కార్యాక్రమాన్ని వచ్చి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృాఎతజ్ఞతలు అన్నారు.

# గుండె జబ్బులపై అవగాహనకు 'ది బ్రౌన్ హార్ట్'

- భారతీయులలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఇతరుల కంటే 2 నుంచి 4 రెట్లు అధికం
- భారతీయులలో 50 శాతం గుండెపోటు 50 ఏళ్లు కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలోనే..
- ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్ డాక్టర్ నిర్మల్ జోషి




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : గుండె జబ్బులతో బాధపడుతున్న భారతీయులలో మార్పు తీసుకు రావాలన్న లక్ష్యంతో 'ది బ్రౌన్ హార్ట్' డాక్యుమెంటరీ చిత్రీకరిస్తున్నట్లు ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఫిజిషియన్ డాక్టర్ నిర్మల్ జోషి తెలిపారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి గుండె నివుణులతో మాట్లాడి చిత్రీకరించే పనిని చేపట్టానని చెప్పారు. ప్రఖ్యాత కార్డియాక్ సర్జన్, విరించి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ తో కలిసి బంజారాహిల్స్ లోని విరించి హాస్పిటల్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల్ జోషి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోని అత్యుత్తమ వైద్యులను కలిగి ఉందన్నారు. వీరు భారతదేశంతో పాటు యూకే, యూఎస్ఏ, ఆస్ట్రేలియా తదితర దేశాలలో ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పారు. ఎక్కడ పని చేసినా భారతదేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని తెలిపారు. ఇది ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. నేను నిర్మిస్తున్న డాక్యుమెంటరీ పేరు 'ది బ్రౌన్ హార్ట్' అన్నారు. సుమారు 35 నుంచి 40 ఏళ్లు హెల్త్ కేర్ లో ప్రాక్టీసు చేశానన్నారు. రోగులను జాగ్రత్తగా చూసుకున్నానని తెలిపారు. ఈ సమయంలో ఒక రోగిని ఒక వైద్యుడు జాగ్రత్తగా చూసుకున్నప్పుడు, ఒకరి జీవితాన్ని మాత్రమే ప్రభావితం చేస్తారన్నారు. బ్రౌన్ హార్ట్ అనే కాన్సెప్ట్ అనేక జీవితాలను ఏకకాలంలో ప్రభావితం చేసే చాలా పెద్ద పని అన్నారు. దీనిని బ్రౌన్ హార్ట్ అని పిలవడానికి కారణం.. భారతీయల హృిదయం ప్రత్యేకమైనదన్నారు. మనలో చాలా మంది త్వరగా గుండెపోటుకు గురవుతున్నారని చెప్పారు. చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు వచ్చే గుండెపోటులో 50 శాతం 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో వస్తుందన్నారు. భారతీయులలో గుండె జబ్బులు ఇతరులతో పోలిస్తే 2 నుంచి 4 రెట్లు అధికంగా ఉన్నాయన్నారు. 19, 25, 30 ఏళ్లు గల వారు వ్యాయామం చేస్తున్న వారు గుండెపోటుతో ఆకస్మికంగా మరణిస్తున్నారని తెలిపారు. డాక్టర్ భట్నాగర్ 19 ఏళ్ల వయస్సులో ఉన్న వ్యక్తికి కూడా శస్త్రచికిత్స చేశారని, అది ఆగాలన్నారు. అందుకే ఈ డాక్యుమెంటరీని నిర్మించే పనిలో పడ్డామన్నారు. వైద్య సంఘం ద్వారా వివిధ వేదికలపైన ప్రజలకు తన ఆందోళనను వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. నిజమైన పాత్రలు, జీవిత సంఘటనలతో కూడిన చిత్రం ద్వారా ఏదైనా చేయడానికి తనను ప్రేరేపించిందని తెలిపారు. ఇది చాలా ముఖ్యమైన అంశం అన్నారు. పూర్తి చిత్రాన్ని రూపొందించడం ప్రారంభించామన్నారు. నేను, నా భార్య ప్రపంచవ్యాప్తంగా ఉన్న నివుణులతో మాట్లాడ టానికి, మానవ కథలను సంగ్రహించడానికి వెళ్ళామన్నారు. గుండెపోటు గల కారణాలను అందమైన కథ రూపంలో తెలియజేస్తున్నామని తెలిపారు. ఇది సందేశాత్మకంగా ఉంటుందన్నారు. ఈ చిత్రం చివరిదైన మూడో భాగంలో ఈ సమస్యపై ప్రజలు ఏమి చేయగలరు అనే దానిపై దృిష్టి పెడతున్నామని చెప్పారు. జూన్‌లో సినిమా విడుదల కావాలన్నారు. డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ అద్భుతమైన ప్రతిభను కలిగి ఉన్నారన్నారు. ఆయన బీఐఎంఏ గ్రాఫ్టింగ్ అనే శస్త్రచికిత్సలో నివుణులన్నారు. డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ టాప్ హార్ట్ సర్జన్ అన్నారు. ఈ చిత్రంలో భారతీయులు ఏమనుకుంటున్నారో వివరించడానికి ఎంపికయ్యారని తెలిపారు. డాక్టర్ భట్నాగర్ బీఐఎంఏ బైపాస్ సర్జరీలో నైపుణ్యం గలవారన్నారు. బైపాస్ సర్జరీలో 20. ఏళ్ల కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ బైపాస్ సర్జరీలో కాళ్లు లేదా చేతుల్లో ఎటువంటి కోతలు ఉండవన్నారు. అందువల్ల ఇది నొప్పి గానీ గాయం గానీ లేని శస్త్రచికిత్స అన్నారు. భారతదేశంలో హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగుపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విరించి హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ మాట్లాడుతూ బీఐఎంఏ బైపాస్ సర్జరీ విస్తృిత ప్రయోజనాలను వివరించారు. ప్రామాణిక కేసులలో ఒక శాతం కంటే తక్కువ రిస్క్‌తో చేసిన ఈ సర్జరీ ఇప్పటికే రోగులలో జీవన నాణ్యత పరిమాణాన్ని ఎలా మెరుగుపరిచింది చెప్పారు. గుండెకు బైపాస్ సర్జరీ అవసరమయ్యే రోగులందరూ గరిష్ట ప్రయోజనాల కోసం ఈ బైపాస్ సర్జరీ చేయించుకోవాలని సూచించారు. ఈ బైపాస్ సర్జరీ రోగికి దీర్ఘకాల జీవితాన్ని ఇస్తుందన్నారు. ఇది బైపాస్ సర్జరీ లేకుండా చేయబడుతుందన్నారు.



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః వసంత పంచమిని పురస్కరించుకుని బుధవారం మేడ్చల్‌లోని ఉమియా థామ్ మందిరంలోగల గోశాలలో కౌ హగ్ కార్యక్రమంలో భాగంగా గోవులకు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,నిఖిల్ పోపట్,సీమా పోపట్,మందిరం ట్రస్టీ కాంతిలాల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## 'జలచైతన్యం' పై సమ్మోహనంగా 'కుందనిక' నృత్యం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః నృత్యగురువు కురుగంటి రాధిక శిష్యురాలు ,వరపుత్రిక డాక్టర్ కుందనిక. 20యేళ్ళుగా కూచిపూడిలో కుందనిక శిక్షణ పొందడమే గాక ప్రతిభ చూపుతూ ఎన్నో కళావేదికలపై నగరంలోనే గాక జాతీయ స్థాయిలోనూ బహుమతులను అందుకుంది కుందనిక. గురువు శ్రీవల్లీరావు వద్ద కథక్‌ను నేర్చుకుంది. రవీంద్రభారతిలో జరిగిన హైదరాబాద్ జిందాబాద్ కల్చరల్ ఫెస్టివల్లో 'జలచైతన్యం'– సేవ్ వాటర్ అంశంపై సంప్రదాయ నృత్యాలతో కుందనిక నృత్యం చేసింది. సమ్మోహనపరిచిన కుందనిక నృత్యం అతిథుల ప్రశంసలను అందుకుంది. కుందనికను సత్కరించి అభినందించారు నిర్వాహకులు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.**

O.S.NO. 97 OF 2024.
Between:
Vijaya Sharada Kotambeti & others
Rep. by their G.P.A. Holder V.Krishna Reddy .....Plaintiffs
And
The Tahsildar Abdullapurmet Mandal & another ... Defendants
To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Ramakrishna Kotambeti @ Kotambedu Ramakrishna, S/o. K. Bala Subramanyam and Consequently to declare them as absolute owners and peaceful possessors of the suit schedule property. The above suit is posted to 01-03-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 01-03-2024, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE PROPERTY

All that the part and parcel of the Open land bearing Plot No.233, admeasuring an area of 332 Sq.yds., equivalent to 277.58 Sq.mtrs., in Sy.Nos.280 and 281, situated at Pedda Amberpet Village, previously Hayathnagar Revenue Mandal, presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by:
NORTH : 25' Wide Road SOUTH: Plot No.232 EAST : Road WEST : Plot No.234

(BY ORDER OF THE COURT)
Hayathnagar.
Dt: 14-02-2024
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar,
Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

## భద్రతే ధ్యేయంగా... భారత్‌లో మొట్టమొదటి శక్తివంతమైన సోడియం అయాన్ బ్యాటరీలను విడుదల చేసిన సోడియన్ ఎనర్జీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ సోడియం అయాన్ బ్యాటరీ డెవలపర్ సోడియన్ ఎనర్జీ సంస్థ తమ స్వయం సాంకేతికతతో అభివృిద్ధి చేసిన సోడియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తులను మొట్ట మొదటి సారిగా భారత్ మార్కెట్ లోకి హైద రాబాద్ వేదికగా విడుదల చేసింది. దీనితో పాటు వాటికి ఉపకరించే యుపి ఎస్, స్టార్టర్ బ్యాటరీ మరియు బ్యాటరీ ప్యాక్ వంటి సోడియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తులను ప్రకటించింది.

**శ్రీ బాల పచియప్ప,కో–ఫౌండర్, సోడియన్ ఎనర్జీ మాట్లాడు తూ. ..** ప్రస్తుతం మార్కెట్ లో వున్న సాధారణ లెడ్ యాసిడ్, లిథియం–అయాన్ బ్యాటరీల కంటే సోడియం–అయాన్ (–) సాంకేతికతతో రూపకల్పన చేసిన ఈ బ్యాటరీలు ఎక్కువ శక్తి నిల్వలను కలిగి వుంటాయని అన్నారు. 2026 నాటికి విద్యుత్ నిల్వల అవసరం ఐదు రెట్లు పెరుగుతుందని ముఖ్యంగా అధిక జనాభా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో ఈ శక్తి నిల్వలు పవర్ స్టోరేజీ దోహదపడే అవకాశం వుంటుందని సోడియన్ ఎనర్జీ,కో ఫౌండర్, బాల పచియప్ప తెలిపారు ఎన్ఐబిలు ఇతర రకాల బ్యాటరీల కంటే ఎక్కువ ప్రయోజనాలను కలిగి ఉంటాయి. భద్రత, నాణ్యత, వేగవంతమైన ఛార్జింగ్ సదుపాయాలు ఉన్నాయి. ఉదాహరణకు అధిక ఎత్తును కలిగిన భారీ రోడ్డు మార్గాలలో కూడ ఎలక్ట్రిక్ బైక్ లు మరింత శక్తివంతంగా పని చేస్తాయి. గ్యాసోలిన్ వాహనాల కోసం బ్యాకప్ పవర్ సప్లైస్, సోలార్ ఎనర్జీ స్టోరేజ్ మరియు స్టార్టర్ బ్యాటరీలు వంటి అనువర్తనాలలో కూడా ఎన్ఐబిలు ప్రకాశిస్తాయి. ఎన్ఐబిల యొక్క అతి ప్రధానమైన ప్రయోజనాలలో ఒకటి భద్రత. లిథియం అయాన్ బ్యాటరీల (ఎల్ఐబి) తో ఫైర్ సేఫ్టీ పెద్ద సమస్యగా మారింది. కానీ సోడియం అయాన్ ఆధారిత బ్యాటరీలు అతిగా ఛార్జ్ చేయటం లేదా ఏదైనా ప్రమాదాలలో వీటి నష్టం చాలా తక్కువగా వుంటూ వినియోగదారుల భద్రతను కాపాడుతుంది. లిథియం కంటే సోడియం 500 రెట్లు అధికంగా వుంటూ పర్యావరణానికి హాని లేకుండా రికవరీ మరియు రీసైక్లింగ్ కి అనుకూలంగా వుంటుంది. లిథియం లభ్యత కొన్ని దేశాలకు చాల పరిమితంగా ఉన్న క్రమంలో అందరికి సోడియం – అయాన్ బ్యాటరీల ఉపయోగం ఎక్కువగా వుండే అవకాశం వుంటుంది. సోడియన్ ఎనర్జీని పి.బాలా మరియు ప్రొఫెసర్ సిసి హాంగ్ సంయుక్తంగా స్థాపించారు. వీరిద్దరూ మూడు దశాబ్దాలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన మరియు సాంకేతికతలో నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. వారి అనుభవంతోనే సోడియన్ ఎనర్జీ తన బ్యాటరీ ప్యాక్ తయారీతో పాటు అప్లికేషన్ సామర్థ్యాలను మరింతగా పెంచుకుంటోంది. కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేలా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేలా సోడియం అయాన్ బ్యాటరీ సాంకేతికతను కలిగి వుందని... ఇదే నినాదంతో దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో మార్చి 2024 లో ప్రత్యేక రోడ్ షోలను నిర్వహిస్తున్నట్లు సోడియన్ ఎనర్జీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రజాబడ్జెట్ భేష్..!-గోపరాజు రవి

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః మన తెలంగాణ బడ్జెట్ బావుందని తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపరాజు రవి పేర్కొన్నారు. గతప్రభుత్వంలో ఆశపెట్టుకున్న భంగపడ్డ నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం భరోసా ఇవ్వాలని, ఉద్యోగనోటిఫికేషన్లు వేసి భారీగా ఉద్యోగకల్పన కల్పించి యువత భవితకు బంగారు బాట వేయాలని ఆయన కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టిపెట్టలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దుచే యాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగు లను రెగ్యులరైజ్ చేయాలని చాలాప్రభుత్వ విభాగాలు కేవలం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోనే మనుగడ సాగించడం జరుగుతుందని, 2,3 దశాబ్దాలుగా సేవలు అంది స్తున్న ఈ ఉద్యోగులను క్రమబద్దీకరణ చేయాలని గోపరాజు కోరారు. వ్యవసాయ కూలీలను ఆదుకుని వారికి సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలను తీసుకురావాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజాబడ్జెట్ అని గోపరాజు రవి ప్రశంసించారు. ఈమేరకు రవి ఓ ప్రకటనలో తెలిపారు.



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR**

O.S. NO. 35 OF 2024
Between:
Sangepu Bhargavi & others ...Plaintiffs
AND
1. The Tahasildar, Abdullapurmet Revenue Mandal,Ranga Reddy District At Abdullapurmet
2. To All concerned ..Defendants

N O T I C E

That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased LATE. Dhananjaneulu, who died intestate on 30-08-2013, due to ill-heath by leaving behind the plaintiffs as her legal heirs against you and another and the above suit is pending before the Hon'ble Prl. Junior Civil Judge, Ranga Reddy District At: Hayathnagar and the above suit is posted on 15-02-2024 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 15-02-2024. At:10:30 Am either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEDULE A PROPERTY

That the peace and parcel of open land bearing plot no.59, admeasuring 167 Sq.ds or 139.53 Sq.mtrs, in sy.No.380 and 380/A,AA,I,O Situated at Thorrur village and grampanchayath, Abdullapurmet Revenue Mandal, R.R.District, T.S and bounded by:North : Plot No.60, South : Plot No.58, East : Plot No.54, West: 30 Feet wide road

(BY ORDER OF THE COURT)
CH. DHANUNJAIAH, ADVOCATE
H.No. 5-5-38/1, Kranthi hills
Vanasthalipuram, Hyderabad

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM ADDITIONAL METRO POUTAN MEGISTRATE AT: HAYATHNAGAR.**

O.S. No. 69/2024
Between:
Boddupally Sindhuja, D/o. Late Boddupally Raju, W/o. srikanth, aged about 30 years, R/o. 4-19/3, munaganoor Village & Mandal, R.R. District - 501511, Telangana.
...Plaintiff / Petitioner
And
The Tahasildar, Abdullapurmet Mandal, Telangana. & Others.
Respondent / Defendants
To
All concerned,

The general public hereby informed that the above named plaintiff filled the above suit for declaration of Legal heirs of Late Boddupally Raju. And the same is posted 28-02-2024 for appearance of Objectors. if any body any objection in the above case make it convenient to appear before the above. Hon'ble Court at 10:30 am on 28-02-2024 either in person or through an advocate duly instructed by you. If you fail to appear before the hon'ble court on 28-02-2021 the matter will be decided on merits in your absence by the order of the court.

**D. MANJULA GEETHA,**
Advocate
SBH Colony, Hayathnagar,
R.R. Dist.

# కూకట్‌పల్లిలో రోడ్డు స్థలం కబ్జా

• రోడ్డుపై అడ్డంగా ఫుట్ పాత్ నిర్మాణం • ఇబ్బందులకు గురవుతున్న స్థానికులు • రోడ్డు స్థలం కబ్జా చేసిన పట్టించుకోని అధికారులు • సంబంధితులపై వెంటనే చర్యలు తీసుకోవాలి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లిలో రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి రోడ్డుకు అడ్డంగా ఫుట్ పాత్ నిర్మించారు. ఇటీవల ఆ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు రోడ్లు వేసినప్పటికీ రోడ్డుకు అడ్డంగా నిర్మించి రోడ్డు కబ్జా చేసినప్పటికీ పట్టించు కోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది. కూకట్ పల్లిలోని ఇంటి నంబరు 5-2-41 - 5-2-46 మధ్యలో ఉన్న రహదారి రామాలయం పాత దేవాలయం రోడ్డు సమీపంలో పాత కూకట్పల్లి మున్సిపాలిటీ వేసిన దానిని స్థానిక నాయకుల మద్దతుతో ఇరు గృహాల యజమానులు ఆక్రమించడంతో స్థానిక పాదచారులకు ఇబ్బంది అసౌకర్యం కలుగుతోంది. అంతేగాక లావణ్య టిఫిన్ సెంటర్ పేరు చట్టవిరుద్ధంగా నడువుతున్నారని వచ్చే పోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారిందని పేర్కొంటూ స్థానికులు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రోడ్డును అడ్డంగా ఫుట్ పాత్ నిర్మించి స్థానికులతో పాటు వచ్చే పోయే ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తు న్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డును అడ్డంగా ఫుట్ పాత్



నిర్మాణం చేసి స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## శ్రీ గాయత్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వసంతపంచమి



హైదరాబాద్, మేజర్ న్యూస్ :స్వస్తిశ్రీ శోభకృ‌ఎతు నామ సంవత్సరం మాఘ మాసం 14వ తేదీ బుధవారం వసంత పంచమి (శ్రీ పంచమి ) పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లిలోని కనకదుర్గ ఆలయంలో శ్రీ గాయత్రీ చారిటబుల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు విద్య సామాగ్రి, తీర్ద ప్రసాదాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ డా. రవి శంకర్ శర్మ (ప్రవచన, పంచాంగ కర్త ) వసంత పంచమి యొక్క ప్రాముఖ్యతను, సరస్వతి దేవి ఆవిర్భావాన్ని విద్యార్థులకు వివరించారు.డైరెక్టర్ సులక్షణ, ఇతర ట్రస్ట్ సభ్యులతో పాటు స్థానికి బీజేపీ సభ్యులు శ్రీనివాస్, శంకర్, ఆలయ అర్చకులు అనంత శర్మ ,తదితరులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం శ్రీరామరక్ష

జీడిమెట్ల మేజర్ న్యూస్ : చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం శ్రీరామరక్షగా కాపాడుతుంది. బాల్యం నుంచే పోషక విలువలు గల సమతుల ఆహారాన్ని అందించాలి. చిన్నారుల ఎదుగుదలకు పోషకాలు కీలక పాత్రపోషిస్తాయి. వారి ఆరోగ్యాన్ని రక్షించ డానికి సమతుల్య ఆహారం అందించాలి. బుధవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, నందానగర్ లో, కృ‌ఎష్ణవేణి టాలెంట్ స్కూల్లో, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కృ‌ఎష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం వారు పోషక ఆహార విలువలు కలిగిన అరటి పండ్లను అందజేసారు. ఈ సందర్భంగా కృ‌ఎష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, చక్కటి ఆరోగ్యాన్ని కూడా పెంపొం దించుకో వాలన్నారు. చదువు, ఆటపాటలతోపాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవా లన్నారు. బాల్యం నుండే పోషక విలువలు కలిగిన పండ్లను సేవించాలన్నారు. ప్రతి మంగళవారం ప్రీ



ప్రైమరీ విద్యార్థులకు పండ్లను అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కృ‌ఎష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అధ్యాపకురాలు భార్గవి రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఇమ్రాన్, అధ్యాపకురాళ్ళు పద్మజ, రజిత,మౌనిక, విజయలక్ష్మి, రమ్యశ్రీ, కృ‌ష్ణవేణి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## 19న శివాజీ జయంతి పురస్కరించుకొని మరమ్మతుల కోసం డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం

### ఉత్సవ సమితి కన్వీనర్ భాస్కర్ గిరి

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ నెల 19వ తేదీన జరగబోయే ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని వారాసిగూడా లో గల శివాజీ విగ్రహానికి మరమ్మత్తు చేయాలని జీహెచ్ఎంసి సికింద్రాబాద్, నార్త్ జోన్, సర్కిల్ 29 డిప్యూటీ కమీషనర్ ని శివాజీ జయంతి ఉత్సవ సమితి కన్వీనర్‌భాస్కర్ గిరి కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. శివాజీ విగ్రహం దీన స్థితిలో ఉందని కావున విగ్రహం చుట్టూ ప్రహరీ గోడతో పార్క్ నిర్మించి, విగ్రహానికి ప్యాచ్ వర్క్, పెయింటింగ్, పూల అలంకరణ చేయాలని కోరారు.



## అష్టలక్ష్మి దేవాలయంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



ఎల్ బి నగర్ మేజర్ న్యూస్: ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో వసంత పంచమి సందర్భంగా దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని దేవాలయం ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు పురోహితులు అక్షరాభ్యాసం చేయించారు. జ్ఞాన సరస్వతి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివచ్చారు.

## ఘనంగా కోటీలో శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కోటి లోని బ్యాంకు స్ట్రీట్ లో శ్రీ శ్రీ నల్ల పోచమ్మ టెంపుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకలు ఈనెల 12న మొదలై బుధవారం 14న అమ్మవారి విగ్రహ ప్రతిష్టలతో ముగిశాయి. ఈ మహా కృ‌ఎతువులను బ్రహ్మశ్రీ కొడకండ్ల రాధాకృ‌ఎష్ణ శర్మ నేతృ‌ఎత్వంలో ఘనంగా జరిగాయి. 12న గణపతి పూజ ,13న హోమాలు, 14న విగ్రహ ప్రతిష్టతో వేడుకలు ముగిశాయి. బుధవారం ఉదయం 11: 14 గంటలకు రేవతి నక్షత్ర మేష లగ్నంలో శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన భక్తుల మధ్యలో ఘనంగా నిర్వహించారు అనంతరం కమిటీ చైర్మన్ మాదాసు శ్రీకాంత్, అధ్యక్షులు జి విటల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలలో దేవాలయ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి రవీందర్, అడ్వైజర్ సత్యం పంతులు, మెంబర్లు మురళీకృ‌ఎష్ణ ,రామ్మోహన్ గౌడ్, శ్రీకాంత్ ,బ్రహ్మం, ప్రమోద్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, రాజేష్ ,సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కవయిత్రి 'శైలజామిత్ర'కు 'భారతకోకిల' పురస్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః కవయిత్రి సాహిత్యశ్రీ 'శైలజామిత్ర'కు భారతకోకిల డా.సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకుని శ్రీకమలాకర ఛారిటబుల్ ట్రస్టు (భారతీకమలాకర్)' సరోజినదేవి పురస్కారాన్ని ' ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది.హైకోర్టు జడ్జి జస్టిస్ రాధారాణి ముఖ్యఅతిథిగా హాజరై శైలజామిత్రను అభినందించారు.ఆమె ఎంఎ ఆంగ్లసాహిత్యం పీజీ పూర్తిచేసారు.నిశ్శబ్దం,అంతర్మథన వేళ,శంఖారావం,అగ్నిపూలు,రాతిచిగుళ్ళు, తడిసి ముద్దయిన కాలం,సృష్టికేతనం (దీర్ఘకవిత )-కవిత్వ పుస్తకాలు రచించారు.మనోనేత్రం,అడ్డా -కథాసంపుటాలు వెలువరించారు. ఆకుపచ్చని జాబిలి,ఈనావది ఏ తీరమో,నీకు నువ్వే,ఈ తప్పెవరిది-నవలలు రచించారు.పలు ఆంగ్ల అనువాదాలు పుస్తకాలు వెలువరించారు.ఉషోదయ వెలుగు, భక్తిరంజని పత్రికల్లో 80కి పైగా వ్యాసాలను రచించారు.పలు ప్రముఖ దినపత్రికలు, వెబ్ మ్యాగ్జైన్స్‌లో 567 కవితలను ప్రచురించారు.సమీక్షకురాలిగా శైలజామిత్ర ప్రతిభ చాటుతున్నారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి కీర్తిపురస్కారం అందుకున్నారు. సాహిత్యశ్రీ -బిరుదును అందుకున్నారు.మహాకవులు- దేవులపల్లి, ఆరుద్ర,శ్రీశ్రీ, జ్వాలాముఖి పురస్కారాలను అందుకున్నారు. తనకు 'భారతకోకిల సరోజినీదేవి' పురస్కారం రావడం పట్ల శైలజామిత్ర హర్షం వ్యక్తం చేసారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో నటి నేహా శెట్టి సందడి

- వినిత్ సిల్వర్ జ్యువెల్లరీ షో రూమ్ ప్రారంభించిన నేహా
- నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం : కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వినిత్ సిల్వర్ జ్యువెల్లరీ షో రూమ్‌ను సినీ నటి నేహా శెట్టి ( డి.జె. టిల్లు ఫేం) ప్రారంభించారు. షోరూమ్ ప్రారంభోత్సవానికి నటి నేహా వస్తున్నారన్న సమాచారంతో పెద్ద ఎత్తున హాజరైన అభిమానులు, స్తానికులకు ఈ సందర్భంగా ఆమె చేతిని ఊపుతు అభివాదం చేశారు. షో రూమ్‌ను కలియ తిరిగిన నటి నేహా నేడు మగువలతో పాటు పురుషులు కూడా అందానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అందుకోసం అందరి కోసం అందమైన సిల్వర్ జ్యువెల్లరీ ఆభరణాలు అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన వినిత్ సిల్వర్ జ్యువెల్లరీ వినియోగదారుల మన్ననలు పొంది పేరు ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు. షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పోరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ నాణ్యత,నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి షో రూమ్ నిర్వాహకులు గుడ్ విల్ సాధించాలని సూచించారు. వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన సిల్వర్ జ్యువెల్లరీ ఆభరణాలు అందించాలనే సంకల్పంతో షోరూమ్ ప్రారంభించామని, తమ షోరూమ్‌లో కుందన్ జ్యువెల్లరీ, డైమండ్ జ్యువెల్లరీలతో పాటు ఇతర ఆభరణాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని షోరూమ్ యజమానులు మూల వినిత్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు నాణ్యమైన జ్యువెల్లరీ వస్తువులు అందించాలనే ఉద్దేశ్యంతో సిల్వర్ జ్యువెల్లరీ షోరూమ్‌ను ప్రారంభించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీఆర్ఎస్ అద్యక్షులు కటికరెడ్డి అరవిందర్‌రెడ్డి, నల్ల రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యువత చూపు అంతా ఉపాధిపైనే : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఉన్నత చదువులు చదివిన, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, శ్రమే పెట్టుబడిగా.. నైపుణ్యమే వ్యాపార దక్షతగా యువత స్వయం ఉపాధిలో రాణిస్తున్నారని, ప్రస్తుతం యువత ఉద్యోగాలు వస్తాయని ఆశతో కాలం వెళ్లదీయకుండా సొంత వ్యాపారాన్ని చేపట్టి ఆర్థికంగా అభివృఎద్ధి చెందుతూ, తద్వారా తమకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. బుధవారం దూలపల్లిలో ఎంఎస్వి యంగ్ ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ హాజరై, కంపెనీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# నేడు జిహెచ్‌ఎంసి జవాన్ల 11వ వార్షికోత్సవ మహాసభలు

- 11వ మహాసభలకు తరలిరండి
- జిహెచ్‌ఎంసి హెల్త్, శానిటరీ, జవాన్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాచిగూడ లోని సత్య నగర్ కమిటీ హాల్ లో జిహెచ్‌ఎంసి హెల్త్, శానిటరీ, జవాన్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నామని అధ్యక్షులు పి పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎస్ ప్రేమానంద్ వెల్లడించారు. తమ అసోసియేషన్ స్థాపించి 11 సంవత్సరాలు ముగిసిందని చెప్పారు. గురువారం జరిగే ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ అదిల్ షరీఫ్ రానున్నట్లు చెప్పారు. ఈ మహాసభల్లో కార్మికుల పెండింగ్ సమస్యలు, సంక్షేమంపై చర్చించనున్నామని వివరించారు. పార్టీలకు అతీతంగా అన్ని సంఘాలను కలుపుకొని ఈ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు .ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ మహాసభలు జరగనున్నాయని పేర్కొన్నారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రిటైర్మెంట్ జరిగిన రోజే బెన్ఫిట్స్ అన్ని అందేలా చూడాలని, గత ప్రభుత్వంలో జరిగిన మోసాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగకుండా చూసే విధంగా ఈ సమావేశాల్లో తీర్మానాలు చేయనున్నామని వివరించారు.' మనం మారుదాం – మన నగరాన్ని మార్చుదాం ' అనే నినాదంతో ఈ 11 వ వార్షికోత్సవ మహాసభలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ మహాసభల కొరకు నగరంలో ముమ్మర ఏర్పాట్లు చేపడుతున్నట్టు తెలిపారు.జిహెచ్‌ఎంసి పరిధిలోని 150 డివిజన్లో ఉన్న జవానులు, ఉద్యోగులు, కార్మికులు, వర్క్ ఇన్స్పెక్టర్స్ కదిలి రావాలని నాయకులు పిలువునిచ్చారు.

# సాయిబాబా దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: గడ్డి అన్నారం డివిజన్ దిల్ సుఖ్ నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ సరస్వతీ మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వసంత పంచమి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ గుండ మల్లయ్య గుప్త తెలిపారు. వసంత పంచమి సందర్భంగా సాయిబాబా సన్నిధిలో శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని అక్షరాభ్యాసం చేశారు. –ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్ 1లో శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు



చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శేఖర్, పొన్నాల తిరుమల్, కోస్గి శంకర్, కనకరాజ్, నర్షి రెడ్డి తదతరులు పాల్గొన్నారు. (ఎల్ బి నగర్, మేజర్ న్యూస్)

## ఎంబ్రాయిడింగ్ మిషన్లు కొనుగోలు చేసిన తమ కస్టమర్లకు లక్కీడ్రా నిర్వహించిన త్రిబుల్ ఆర్ స్మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని తమ ప్రధాన కార్యాలయంలో త్రిబుల్ ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దినబంధు సాహు, సంస్థ సీఈఓ జై గోపాల్ కృపఎష్ణన్, మేనేజర్ విజయ్ కుమార్ పాల్గొని తమ సంస్థలో ఎంబ్రాయిడింగ్ మిషన్లు కొనుగోలు చేసిన కస్టమర్లకు 2023 –24 సంవత్సరానికి గాను లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి కారు, రెండవ బహుమతిగా నాలుగు బైకులు , మూడవ బహుమతిగా 20 కుట్టుమిషన్లు గెలుపొందిన వారికి అందజేయనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీనబంధు సాహు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మా సంస్థ మ్యాను ఫ్యాక్చరింగ్ లో నాణ్యమైన మిషన్లను తయారుచేసి తక్కువ ధరలకు కస్టమర్లకు అందించడమే కాకుండా వారికి బహుమతులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈనెల 18వ తేదీన ప్రసాద్ ల్యాబ్ లో తమ కస్టమర్లకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి కొనుగోలుదారుడు ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## పాబ్లో తో భాగస్వామ్యం కుదుర్చుకున్న క్రిస్మ్




బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ ః విభిన్నమైన లగ్జరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియో క్రిస్మ్ లగ్జరీ గృఎహోపకరణాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఐకానిక్ గ్లోబల్ బ్రాండ్ పాబ్లో తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ లోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడారు.. పాబ్లో బ్రాండ్ కు మాస్టర్ ఫ్రాం చైజీగా క్రిస్మ్ ను ప్రారంభించడం పట్ల ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద డిస్ప్లేతో కస్టమర్ లు తమ విస్తృఎతశ్రేణి ఉత్పత్తుల అనుభవాలను సొంతం చేసుకోవచ్చని అన్నారు. పాబ్లో తో భాగస్వామ్యం క్రిస్మ్ కోసం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని తెలిపారు. ఈ భాగస్వామ్యం ఖాతాదారులకు అసమానమైన నైపుణ్యం, శాశ్వతమైన చక్కదనాన్ని అందిస్తుందని తెలిపారు. క్రిస్మ్ వద్ద ప్రతిభాగం సూక్ష్మంగా క్యు చేయబడి అధునాతన, ఆకర్షణీయత ల సామరస్య కలయికను సూచిస్తుందని తెలిపారు.

## జలమండలిలో టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): టీజీవో సెంట్రల్ కమిటీ సూచనల మేరకు.. జలమండలిలో టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో టీజీవో హైదరాబాద్ జిల్లా సెక్రటరీ, జలమండలి శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖాదర్ బుధవారం ప్రారంభించారు. ఇందులో జలమండలిలో ఉన్న గెజిటెడ్ ఆఫీసర్లు అందరూ సభ్యత్వం పొందారు. వారందరికీ ఆయన రశీదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంలు సరస్వతి, చంద్రజ్యోతి, కేదారేశ్వరి, సుగంధిని, టీజీవో జలమండలి శాఖ ఈసీ మెంబర్లు రమేశ్ బాబు, ఉత్తమ్ సింగ్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హరిహరపురంలో ఘనంగా శ్రీ త్రిశక్తి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

### హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ త్రిశక్తి దేవాలయం 10 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకలను పురస్కరించుకొని స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దంపతులు బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ నారాయణరెడ్డి, ట్రెజరర్ రవీందర్‌కుమార్, కాలనీ గౌరవాధ్యక్షులు శంకరయ్యగౌడ్, మురళీకృష్ణ, రంగనాథం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆకాంక్షించారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ లో కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా ప్రశాంతంగా జీవించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ మంజునాథ్, ప్రెసిడెంట్ పూర్వ,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు కొండా బాబు,



చారీ,రాజు, లక్ష్మణ్, సతీష్, దుర్గ ప్రసాద్, ఆనంద్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 4 గ్రంథాలు ఆవిష్కరణ...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ 30వ వార్షికోత్సవం త్యాగరాయగానసభలో జరిగింది.అమెరికా'కాకరకాయ' కథలూ-కమామీషులూ(డా.వంగూరి చిట్టెన్‌రాజు రచన)ను జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు(సినీగేయరచయిత) ఆవిష్కరించారు.అర్థశతాబ్దంలో అమెరికా తెలుగు కథలు-పుస్తకాన్ని సాహితీవేత్త డా.సి.మృణాళిని ఆవిష్కరించారు.'దయాస్పోరా తెలుగు కథానిక-2023' 17వ సంకలనం గ్రంథాన్ని సాహితీవేత్త డా.వోలేటి పార్వతీశం ఆవిష్కరించారు. స్వయంసిద్ధ (శ్రీదేవి మురళీధర్ అనువాదం) పుస్తకాన్ని తనికెళ్ళభరణి (సినీనటుడు) ఆవిష్కరించారు. వీరితో పాటు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్,నిర్వాహకుడు డా.వంగూరి చిట్టెన్‌రాజు,డా.కడిమిళ్ళ వరప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. గాయనీ గాయకులచే 'తెలుగు లలిత గీతాలాపన' కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు.డా.వంశీరామరాజు,రాధిక మంగిపూడి, డా.తెన్నేటిసుధాదేవి, శైలజాసుంకరపల్లి -ఈ వేడుకలను సమన్వయం చేసారు.

## సిద్ధార్థ విద్యా సంస్థలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో సిద్ధార్థ హై స్కూల్ లో బుధవారం నాడు వసంతపంచమి సరస్వతి దేవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కార్యక్రమానికి హాజరై సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సరస్వతి దేవి అనుగ్రహంతో విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ప్రస్తుత పోటీ ప్రపంచంలో జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అంజి, శ్రీనివాస్, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో సాహిత్య సభలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ నేటి నుండి (ఫిబ్రవరి15-17) ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సాహిత్య సభలు ప్రారంభమవుతున్నాయి.అన్ని యూనివర్సిటీలనుంచి పరిశోధక విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు పత్రసమర్పణలు చేయనున్నారు. ఈమేరకు సంస్థ పోస్టర్ ను బుక్‌ఫెయిర్‌లో కవి రామ కృష్ణచంద్రమౌళి ఆధ్వర్యంలో విడుదల చేసారు.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తజనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: వసంత పంచమి (శ్రీ పంచమి) పురస్కరించుకొని బుధవారం కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలోని శ్రీ సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకములు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించి, సామూహిక అక్షరాభ్యాసములు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై వారి పిల్లలకు అక్షరాభ్యాసములు, అన్న ప్రాసనలు నిర్వహించుకొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్, ధర్మకర్తలు, అర్చకులు సిబ్బంది అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఫిబ్రవరి 16న జరిగే మోటారు వాహనాల బంద్ పోస్టర్ ఆవిష్కరణ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టం 2019ని రద్దు, హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా చేపట్టనున్న ఒక రోజు మోటారు వాహనాల బంద్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ బంద్ కార్యక్రమంలో పాల్గొనాలని జేఏసీ నాయకులు బి.వెంకటేశం (ఎఐటియుసి), శ్రీకాంత్ (సిఐటియు), వి.మారయ్య (బిఆర్టియు) ప్రవీణ్ (ఐఎఫ్టియు), ఎం.ఎ.సలీం, మిర్జా రఫత్బేగ్, లారీ యజమానుల సంఘం రాజేందర్ రెడ్డి, క్యాబ్ జేఏసీ నాయకులు సల్లావుద్దీన్, నగేష్, సతీష్, బి.తిరుమలేష్ గౌడ్, దూపం ఆంజనేయులు, బి.రాజుగౌడ్, కిరణ్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాల నుంచి పెరగని ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత




ప్రయాణం కల్పించటం వలన నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రవాణా రంగ కార్మికులకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, ఆటోలకు ప్రభుత్వమే ఉచిత ఇన్సూరెన్సు ప్రవేశపెట్టాలి, అక్రమంగా తిరుగుతున్న ఓలా, ఉబర్, రాపిడో టూవీల్లర్లను నిషేధించాలి. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఉచిత యాప్ను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం 16న ఒక రోజు ఆటో, క్యాబ్, లారీ, రాష్ట్ర వ్యాపితంగా బంద్చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్. జంగయ్య, యం.డి.ఉమర్ఖాన్, క్రిష్ణమూర్తి, ఎ.బిక్షపతి యాదవ్, క్రిష్ణయ్య, ఎస్.కె.లతీఫ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈబంద్లో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, ఐఎన్టియుసి, బిఆర్టియు తదితర సంఘాలు పాల్గొంటున్నాయి.

# ఘనంగా జియాగూడలోని ఇమాంపురాలో బొడ్రాయి నాభి శిల విగ్రహం ప్రతిష్ఠ కార్యక్రమం



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలో బుధవారం బొడ్రాయి నాభి శిల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రారంభంలో వేద పండితులతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,అనంతరం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్,జలమండలి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు యాదయ్య, సంతోష్‌కుమార్, లక్ష్మీనారాయణ, వినయ్‌కుమార్,ఎం. మహేష్‌బాబు,వై.జస్వంత్ కుమార్,శివకుమార్, సత్యనారాయణ,నర్సింగ్‌రావు, జగదీష్, ఏ.గౌతమ్,అర్జున్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిటిడి ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినం సందర్భంగా ఈనెల 16వ తేదీన రథ సప్తమి మహోత్సవం నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్ టీటీడీ ధర్మ ప్రచార మండలి సభ్యులు టీ సురేందర్, కనకయ్య లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలు జిల్లా పరిషత్ హై స్కూల్ కర్మన్ఘాట్ హైదరాబాద్ నందు, జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంజాపూర్ అబ్దుల్లాపూర్ మెట్ మండలం రంగారెడ్డి జిల్లా యందు, జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ వికారాబాద్ నందు, భారతీయ విద్యా నికేతన్ స్కూల్ కృష్ణానగర్ మౌలాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నందు విద్యార్థుల చేత సూర్య నమస్కారములు, ఆదిత్య హృదయ పారాయణంసూర్య భగవానుని పూజ ప్రసాద వితరణ మరియు సూర్య భగవానుని ప్రాముఖ్యత సప్తమి యొక్క విశిష్టత ఈనాటి విద్యార్థులకు తెలియపరుస్తూ అన్ని పాఠశాలల యందు ఉదయం 9 గంటల నుంచి ఈ రథసప్తమి సూర్య నమస్కారములు కార్యక్రమం నిర్వహించబ డునని తెలిపారు. ఈ రథసప్తమి మహోత్సవం యొక్క గోడపత్రిక ఆవిష్కరణ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ బాలాజీ భవన్ నందు బుధవారం నిర్వహించారు.

## సుందర్బన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాజా ప్యాకేజింగ్‌ను ప్రవేశపెట్టిన సఫోలా హనీ

హైదరాబాద్, మేజర్ న్యూస్; మారికో లిమిటెడ్ యొక్క సఫోలా హనీ, భారతదేశంలో ప్రముఖ హనీ బ్రాండ్, సుందర్బన్స్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న తన సఫోలా హనీ యాక్టివ్ వేరియంట్ కోసం సరికొత్త ప్యాకేజింగ్ ను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉంది. ఈ ఉత్తేజకరమైన ప్యాకేజింగ్ రిఫష్తో పాటు, బ్రాండ్ తన ప్రచారంలో భాగంగా లీనమయ్యే సిజిఐ వీడియోను ప్రారంభించింది. ఈ ఆకర్షణీయమైన వీడియో ప్రదర్శన భారతదేశంలోని ముంబై, మహారాష్ట్రలోని ఐకానిక్ ఛత్రపతి శివాజీ టెర్మినస్ సమీపంలో దృశ్యమానంగా ప్రదర్శించబడుతుంది - ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం మరియు చారిత్రాత్మక రైల్వే టెర్మినస్, ఆవిష్కరణ ఈవెంట్కు గొప్పతనాన్ని జోడిస్తుంది. ఈ ఆకర్షణీయమైన వీడియో ప్రదర్శన భారతదేశంలోని మహారాష్ట్రలోని ముంబైలో సుప్రసిద్ధ ఛత్రపతి శివాజీ టెర్మినస్ సమీపంలో ప్రదర్శించబడుతుంది. తాజా ప్రచారం కొత్త సఫోలా హనీ యాక్టివ్ ప్యాకేజింగ్ చుట్టూ ఉత్సాహం, నిరీక్షణను పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది, ఇది అడవులు మరియు సుందర్బన్స్ వంటి సహజమైన ప్రాంతాల నుండి సేకరించిన సహజమైన మరియు కల్తీ లేని తేనెను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను సూచిస్తుంది. రిఫష్ చేయబడిన ప్యాకేజింగ్తో, వినియోగదారులు ఇప్పుడు కొత్త ప్యాక్ యొక్క సారాంశాన్ని చూస్తూ, దాని ఆకర్షణీయమైన ఆకృతిలో మునిగిపోవచ్చు.




కొత్త ప్యాకేజింగ్ రిఫష్ గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, శ్రీ వైభవ్ భంచావత్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఇండియా ఫుడ్స్ బిజినెస్, మారికో లిమిటెడ్ ఇలా పేర్కొన్నాడు: సఫోలా హనీ యాక్టివ్ కోసం రిఫష్ చేసిన ప్యాకేజింగ్ను ప్రవేశపెట్టడం పట్ల మేము సంతోషిస్తున్నాము, ఇప్పుడు మేము అందించే తేనె సుందర్బన్స్ ఫారెస్ట్ నుండి సేకరించిన తేనెతో సహా స్వచ్ఛత మరియు సహజ సారాన్ని పొందుపరిచే ఆకర్షణీయమైన కొత్త రూపాన్ని కలిగి ఉంది. ఇది ప్యాకేజింగ్ రిఫష్ను పూర్తి చేసే సంతోషకరమైన దృశ్య అనుభవం మరియు అద్భుతమైన తేనె అనుభవాన్ని అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. సఫోలా హనీ, దాని స్వచ్ఛతకు ప్రసిద్ధి చెందిన, సుందర్బన్స్ ఫారెస్ట్ నుండి సేకరించిన తేనెతో రూపొందించబడింది. వినియోగదారులు కొత్త ప్యాకేజింగ్లో కూడా అదే అద్భుతమైన రుచి మరియు నాణ్యతను ఆస్వాదించగలరు. ఈ ప్రచారం ప్రకృతి నుండి నేరుగా ఒక ప్రామాణికమైన తేనె అనుభవాన్ని అందించడానికి సఫోలా యొక్క కొనసాగుతున్న అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాలు కార్మికుల పాలిట శాపాలు




### చంద్రశేఖర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల పాలిట శాపంగా మారాయని, వాటిని తక్షణ మే రద్దు చేయాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, అలీప్ ఇండస్ట్రియల్ ఏరియాలో సీఐటీయూ పారిశ్రామిక ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె ప్రచారం విస్తృతంగా నిర్వహించడం జరిగింది. ఆ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కార్మిక చట్టాల స్థానంలో కార్మికులను పెట్టుబడుదారులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు. సమ్మె హక్కును కాలరాస్తుందని ఆక్షేపించారు. పిఎఫ్ ఈ ఎస్ ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని, తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి దుర్మార్గంగా తీసుకొస్తున్నదని, కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి కార్మికులను గురి చేస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి 26,000 నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ బిజెపి తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చి కార్మిక వర్గాన్ని ప్రజలను ఏమరుస్తున్నారన్నారు. ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంట్లో వామపక్షాల కృషి వల్ల ఉపాధి హామీ పథకం వచ్చిందన్నారు. ఈ పథకాన్ని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పొందుతుందన్నారు. కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారని, ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజువారి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను 100శాతం వాటాలు తెగ నమ్ముతుందన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. సామాన్య ప్రజల కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పోర్నకంటి స్వామి ప్రవీణ్, ఎం ఎల్లమ్మ యాదగిరి, ఐఎన్టియూసి నాయకులు వి. కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు పి.శ్రీనివాస్, ఏఐసిటియు నాయకులు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మికి అరుదైన గౌరవం



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ –కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ జితేందర్ సింగ్ శుంటి చేతులమీదుగా హైదరాబాద్ కి చెందిన నరాల వరలక్ష్మి గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నఅమెరికాకు చెందిన యూనివర్సిటీ, హైదరాబాద్ కు చెందిన వరలక్ష్మి కి ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ ను కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ జితేందర్ సింగ్ శుంటి చేతులమీదుగా సగౌరవంగా అందించింది. దేశ రాజధాని ఢిల్లీ లో నిర్వహించిన ఈ అవార్డు ప్రధాన కార్యక్రమంలో యూనివర్సిటీ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వరలక్ష్మి వివిధ కంపెనీలకు కంపెనీ సెక్రెటరిటీగా, కేంద్ర ప్రభుత్వ ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా, ఇన్సోల్వన్సీ ప్రొఫెషనల్ గా, రిజిస్టర్డ్ వాల్యర్ గా సేవలు అందించడంతో పాటు, పలు సంస్థలతో సహకారంతో విమెన్ ఎంపవర్మెంట్ , ఎంట్రప్రెన్యూర్షిప్, స్టార్ట్ అప్ లకు సహాయ సహకారాలు అందిస్తున్నా రు. నిరుపేద యువతీ యువకులకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనకు ఈ అవార్డు రావడం తో తన బాధ్యతను మరింత పెంచింది అన్నారు , రానున్న రోజుల్లో యువతీ యువకులకు ఉపాధి అవకాహలుగల స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో శిక్షణతో పాటు, స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు అందిస్తామన్నారు . యువతీ యువకులు స్టార్టప్ లు ఏర్పాటు చేసుకొని జీవితంలో స్థిరపడడానికి తన వంతుగా తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తనకుగౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీకి, సెలక్షన్ కమిటీకి, అవార్డు అందించిన పద్మశ్రీ జితేందర్ సింగ్ శుంటి కి ఆమె కృతజయతలు తెలిపారు.

## 'సుస్వర' కళాభారతి....!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ' సుస్వరసుగుణ కళాభారతి' –స్వచ్ఛంధ సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి సిటీకల్చరల్ సెంటర్ లో వైభవంగా జరిగింది. సంస్థ వ్యవస్థాపకులుగాయకుడు,ఆర్టిస్టు,జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ రిటైర్డ్ అధికారి డాక్టర్.రవిమన్యు సమర్పణలో ఈ కార్యక్రమం జరగింది. 'గానగంధర్వ'పద్మశ్రీ ఘంటసాల50 వర్ధంతిని పురస్కరించుకుని ఈపాటల కార్యక్రమం జరిగింది.' బ్రతుకంత బాధగా కలలోని గాధగా' శీర్షికన ఈ వేడుక జరిగింది. రవిమన్యుతో పాటు రాగరేఖ,నిషిజా రమణి,ఏ.శ్రీచందన, లక్ష్మీరత్నం పాటలను ఆలపించారు. కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్, పురుషోత్తం,మల్లెపూల, మధుబాపుశాస్త్రి,జి .శ్రీనివాస్,వంశీరా మరాజు– అతిథులుగా హాజరయ్యారు. వేముల రామకృష్ణారావు,సుధీర్.జె పాల్గొన్నారు.

## ' సిరి 'మువ్వల సందడి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ – సిరిమువ్వ కల్చరల్ అకాడమీ నృత్యగురువు 'అను' శిష్యబృందం తెలుగు విశ్వవిద్యాలయంలో చేసిన నృత్యప్రదర్శనలు విశేషంగా అలరించాయి. విజయమాధవి సేవా సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు విజయమాధవి,విధిసాయిజా ఆధ్వర్యంలో 'నేషనల్ మ్యూజిక్ ,డ్యాన్స్ ఫెస్టివల్ –4 'నిర్వహించారు. అను శిష్యబృందం ప్రతిభ చాటారు. బాలలకు సర్టిఫికేట్లు,మెమెంటోలను అందించారు నిర్వాహకులు. .

# అభివృద్ధి పనుల్లో హిమాయత్ నగర్ ముందంజ

## ● రూ. 23 లక్షల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన ● కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంజయ్ గాంధీ నగర్ కాలనీలో ఓల్డ్ పెన్షన్ ఆఫీస్ వద్ద 23 లక్షల సీసీ రోడ్ పనులకు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ శంకుస్థాపన చేశారు. బుధవారం సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పనులను ప్రారంభించారు. డివిజన్లో అభివృఎద్ధి లక్ష్యంగా ,ఎమ్మెల్యే దానం నాగేందర్ సహకారంతో ముందుకు పోతున్నామని అన్నారు. త్వరలో ప్రజల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలను డివిజన్లో చేపట్టనున్నామని తెలిపారు. రోడ్డుపనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు గోపీనాథ్ రెడ్డి, శైలేష్, అశ్విన్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు జాకీ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



## సరోజిని నాయుడు జయంతిలో జిహెచ్ఎంసి మహిళా కార్మికులకు చీరల పంపిణీ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజిని నాయుడు జయంతిని బిజెపి నాయకులు సుధాకర్ గాంధీ ఘనంగా నిర్వహించారు. బుధవారం రామంతపూర్ లో జిహెచ్ఎంసి మహిళ పారిశుద్ధ్య కార్మికులకు ఈ సందర్భంగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... జిహెచ్ఎంసి కార్మికులు ఎల్లవుడూ నగరాన్ని శుభ్రంగా

### బిజెపి నాయకులు సుధాకర్ గాందే పంపిణీ

ఉంచటానికి నిరంతరం కష్టపడతారని అన్నారు.వారి కృాఎషి వల్లే మన రోడ్లు, వీధులు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు కీర్తించారు. ప్రజల క్షేమం కోసం జిహెచ్ఎంసి కార్మికులు నిస్వార్థమైన సేవ చేస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహించడమంటే మహిళా శక్తిని ప్రోత్సహించడమేనన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలకు వచ్చిన అందరూ ... నారీ శక్తి సాధికారతకు కృాఎషి చేయాలన్నారు. అంతేకాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చిందని తెలిపారు. వారి సాధికారతకు పెద్దపీట వేస్తుందన్నారు. గత 10 ఏళ్లలో మహిళా శక్తిని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు మన మోడీ ప్రభుత్వం విశేషంగా పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగుడా కార్పొరేటర్ చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రావణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: కొత్తపేట నందు మొట్టమొదటి జ్యువలరీ ఫ్యాక్టరీ ఔట్లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ప్రారంభించారు 14 ఫిబ్రవరి బుధవారం ఎల్ బి నగర్ రోడ్, కొత్తపేట లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నో ఆఫర్లు ప్రకటించారు, ఎంత బంగారం కొంటే అంత వెండి ఉచితం అలాగే, మేకింగ్ చార్జెస్ లేవు,వి ఏ . 2-12 శాతం మాత్రమే. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కేపీహె చ్ బి, ఖమ్మం నందు తమ బ్రాంచిలను ప్రారంభించామని



మేము ఊహించినదానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు కొత్తపేట లో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి నరసింహ రెడ్డి మాట్లాడుతూ...మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు కృాఎతజ్ఞతలు తెలిపారు. అలాగే మరెన్నో బ్రాంచిలను ప్రారంభిస్తామని తెలిపారు.

## వివేకానంద హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత కంటి చికిత్స శిబిరం



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన వివేకానంద హైస్కూల్లో బుధవారం బాలానగర్ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు డా. వై. కృష్ణారావు ప్రత్యేకంగా విద్యార్థిని,విద్యార్థులకు కంటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజిషియన్ డా.మధుసూదన్రెడ్డికూడ పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ ఏడ్యుకేషనల్ అకాడమి అధ్యక్షురాలు రేష్మారెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమాతోపాటు ఆసుపత్రి డాక్టర్ల సిబ్బంది,పాఠశాల టీచర్లు పాల్గొన్నారు. చివరగా పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్రెడ్డి ప్రత్యేకంగా ఆసుపత్రి వైద్య నిపుణులకు,సిబ్బందికి మెమోంటోను అందజేశారు.

## అబ్బురపరచిన 'హర్షిణి'నృత్యం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః విజయమాధవి సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బేబి హర్షిణి చేసిన సంప్రదాయ నృత్యాలు విశేషంగా అలరించాయి. కుషాయి గూడకు చెందిన గుదిమెల్ల గోపి,పవిత్రల కూతురు హర్షిణి 6వ తరగతి జేవియర్ స్కూల్లో చదువుతుంది.ప్రీతి నృత్యగురువు విజయమాధవిసేవా సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు విజయమాధవి, విధిసాయిజాలతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులు-శశికళారెడ్డి, ఝాన్సీ, అనుప్రసాద్లు అతిథులుగా హాజరై చిన్నారి హర్షిణిని అభినందించారు. చదువుతో పాటు కళల్లో రాణిస్తున్న చిన్నారిని వారు ప్రశంసించారు. సర్టిఫికేట్ ,మెమెంటో అందించారు.తన చిన్నారికి బహుమతులు రావడం పట్ల పేరెంట్స్ జీ.గోపి,పవిత్రలు హర్షం వ్యక్తం చేసారు.

## లాస్య నందితను పరామర్శించిన కేటీఆర్

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; నల్లగొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలకు గురై కోలుకుంటున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందితను.... బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసిన కేటీఆర్... లాస్యనందిత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే లాస్యనందిత త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. లాస్యనందితను పరామర్శించిన వారిలో కేటీఆర్ తో పాటు ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పుల్వామాలో జరిగిన దాడిలో అమరులైన భారతీయ వీర జవాన్ల చిత్రపటాలకు బుధవారం కాచిగూడ చౌరస్తాలోని వీర సావర్కర్ విగ్రహంవద్ద తెలంగాణ బజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు,బి.జె.పి. సీనియర్ నేత గోవింద్ రాఠి,బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు,ప్రతినిధులు రజినీ,సునీల్ అగర్వాల్,మనోజ్,తరన్జీత్ సింగ్,ప్రాచీ జైన్,అభినయ్ తివారి, నవ్నీత్,రాజారామ్,నరేష్ తదితరులు పాల్గొని,అమరవీర భారత జవాన్ల చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072